క్లుప్తంగా

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



ఉత్సాహంగా కబడ్డీ ఆడుతున్న ఆటగాళ్లు

రోలుగుంట: ఈ నెల 5న ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమ, మంగళవారాలు హోరాహోరీగా జరిగాయి. అనకాపల్లి, విశాఖ జిల్లాల నుంచి 50 జట్లు పాల్గొన్నాయి. సోమవారం రాత్రి అచ్యుతాపురం, గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం జట్లు నువ్వా నేనా రీతిలో పోటీపడ్డాయి. తొలి నుంచి సమాన స్కోరుతో పోరాడిన ఇరుజట్లలో చివరికి అచ్యుతాపురం ఒక మార్కు ఆధిక్యతతో విజయం సాధించి వీక్షకులను ఆశ్చర్యపరచింది. ఆటగాళ్లకి భోజనం తదితర ఏర్పాట్లు చేశారు

నేడు కె.జె.పురంలో పండిట్ నెహ్రూ తీర్థం



నెహ్రూ విగ్రహానికి రంగులు వేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్: దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తీర్థం కె.జె.పురంలో బుధవారం నిర్వహించనున్నట్లు స్థానిక మదర్ థెరిసా యువజన సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి రంగులు వేయించారు. తీర్థం సందర్భంగా శాలిపేట వీధిలో నెహ్రూ విగ్రహం వద్ద చిన్నారులతో దేశభక్తి గీతాలాలపన, ప్రముఖు ల సందేశాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల పండగ



మట్టవానిపాలెంలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

రావికమతం: మట్టవానిపాలెంలో పరదేశమ్మతల్లి, గొంప గ్రామంలో పైడితల్లతల్లి, మర్రివలసలో నూకాలమ్మతల్లి పండగలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఘటాల ఊరేగింపు భారీగా జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు, మహిళలు బారులు తీరారు. ఈ సందర్భంగా విద్యుదీపాలంకరణతోపాటు భారీ సెట్టింగులు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.


నవ ధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

రావికమతం: నవ ధాన్యాల సాగు నేల తల్లి బాగు, ప్రపంచం చూపు ప్రకృతి వ్యవసాయం వైపు అనే నినాదంతో వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కొత్తకోటలో మంగళవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. నేల తల్లి సారవంతంగా ఉండాలంటే ప్రతి రైతు నవ ధాన్యాల సాగు చేయాలని సూచించారు. కొత్తకోట ఆర్బీకే పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, స్కూల్ కమిటీ చైర్మన్ అడ్డూరి నానాజీ, ఏవో రమేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జగదీష్ పాల్గొన్నారు.

పాడిరైతుకు బీమా చెక్కు అందజేత



అచ్చియ్యమ్మకు చెక్కు అందజేస్తున్న హరిబాబు, దేముడుబాబు

మాకవరపాలెం: తామరంలో పాడిరైతు గనిశెట్టి అచ్చియ్యమ్మకు తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు బీమా చెక్కు అందజేశారు. ఆమె పాడిగేదె మరణించిన నేపథ్యంలో విశాఖ డెయిరీ తరఫున రూ.45 వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో మంగళవారం ఇక్కడి పాల సొసైటీ భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెయిరీ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. డెయిరీ సూపర్‌వైజర్ దేముడుబాబు, సొసైటీ అధ్యక్షుడు అప్పారావు, మాజీ అధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి



కొత్తకోట గ్రామంలో ప్రజల సమస్యలు వింటున్న ధర్మశ్రీ

- గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రావికమతం: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిపై సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి దృష్టి సారిస్తున్నారని, అర్హులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. కొత్తకోట మేజర్ పంచాయతీ 6, 7వ వార్డుల్లోని అంబేడ్కర్, అరుంధతి కాలనీల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని, ఎవ్వరూ పట్టించుకోలేదని కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. దాంతో ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 20లోగా సమస్య పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అరుంధతి కాలనీ వాసుల కోరిక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మేరకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఎంపీపీ పైల రాజు, వైస్ ఎంపీపీలు దంట్ల వెంకట రమణ, భవానీప్రసాద్, మండల సచివాలయ కన్వీనర్ జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, జెడ్పీటీసీ భర్త తలారి ఆదిమూర్తి, శీలం శంకర్రావు, ఉప సర్పంచ్ పందల దేవా, ఎంపీటీసీలు కుంచా లక్ష్మి, పూడి దేవా, పైల చినమ్మలు, కేదారిశెట్టి గున్నాజీరావు, నాయకులు సీతా శ్రావణి గిరి, తాటికొండ చిన్నంనాయుడు, కొశిరెడ్డి శివాజీ, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



నవరత్నాలపై మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

నాతవరం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రాజకీయాలతో ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మండలంలోని మాధవనగరం, గంటా వారి కొత్తగూడెం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు, ఇంటింటికీ వెళ్లి నవరత్నాలపై వివరించారు. మాధవనగరం పంచాయతీని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిద్దాబత్తుల వెంకటరమణ, సర్పంచ్ సామల చింతల్లి అభీష్టం మేరకు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. అర్హత ఉండి ఇంకా ఎవ్వరికైనా సంక్షేమ పథకం రాకపోతే దరఖాస్తు చేస్తే నిబంధనల ప్రకారం అందజేస్తామన్నారు. మాధవనగరంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. రూ. 4 కోట్లతో త్వరలో పనులు చేపడతామన్నారు. గ్రామస్తులు తన దృష్టికి రెవెన్యూ, డ్రైనేజీ, పట్టాలు, పింఛన్లు సమస్యలను తీసుకొచ్చారని, వీటిని అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారిస్తామన్నారు. ఉగాది లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. తాండవ నిర్వాసితుల పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పైల పోతురాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు, ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, ఎంఈవో తాడి అమృత్‌కుమార్, జేఈలు రాజేష్, జోగారావు, రామకృష్ణ, వెలుగు ఏపీఎం మర్రి లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజరు విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పల్లి భీమయ్యమ్మ, తమరాన సత్యనారాయణ, కరక రేణుక, సర్పంచులు మలపురెడ్డి బాబ్జి, మిరపల వెంకటరమణ, కాళ్ల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ఇట్టంశెట్టి శ్రీను, సుర్ల యోగీశ్వరుడు, కరక అప్పలరాజు, పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చెక్కా జోగిరాజు పాల్గొన్నారు.

కొత్తకోట హైస్కూల్‌కు కంప్యూటర్ల వితరణ



కంప్యూటర్ శిక్షణ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: కొత్తకోట హైస్కూల్‌కు ఎస్‌ఆర్‌ఐ సీనరేజెస్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ మూడు కంప్యూటర్లను వితరణగా అందించారు. వీటిని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ నడిపిస్తోన్న శ్రీరామ్ ఇక్కడి విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకు ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. హైస్కూల్ కమిటీ చైర్మన్ అడ్డూరి నానాజీ, హెచ్‌ఎం సత్యారావు, ప్రజా ప్రతినిదులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి విస్తృతంగా ప్రభుత్వ కార్యక్రమాలు

ఎంపీపీ సుర్ల రాజేశ్వరి



మాట్లాడుతున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి

నర్సీపట్నం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు పని చేయాలని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, రైతులకు అందిస్తున్న రాయితీలు, వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మద్యం షాపుల్లో మద్యం కొనుగోలు చేసి బయట తాగుతున్న వ్యక్తులపై కేసులు పెట్టడం వల్ల ఇబ్బంది పడుతున్నారని వేములపూడి ఎంపీటీసీ బొళెం రాంప్రసాద్ వాపోయారు. వైన్‌షాపుల వద్ద పర్మెంట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ఎస్‌ఈబీ, పోలీసు అధికారులు ఆలోచన చేయాలని ఎంపీపీ సూచించారు. ఓఎల్‌పురం పంచాయతీ రెవెన్యూ పరిధి నిర్ధారించకపోవటం వల్ల పంచాయతీ నష్టపోతుందని, అనేక సార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని సర్పంచ్ బంటు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేసి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని తహసీల్దార్ అన్నాజీరావు హామీ ఇచ్చారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఎంపీడీవో జయమాధవి, వైస్ ఎంపీపీలు ఇన్నం రత్నం, తాతబాబు, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు



ర్యాలీ నిర్వహిస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

నర్సీపట్నం: కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టాలకు తూట్లు పొడుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పోస్టల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలి పని చేసుకుంటున్న నిరుపేదలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల జాబ్‌కార్డులకు పని కల్పించాలంటే, రెండు లక్షల 40 వేల కోట్లు రూపాయలు అవసరమన్నారు. గత బడ్జెట్‌లో రూ.89,400 కోట్లు కేటాయించి, ఈ ఏడాది రూ.60 వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. ప్రభుత్వ విధానాలతో గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. జాబ్‌కార్డుకు రెండు వంద రోజులు పని కల్పించి, రూ.600 కూలి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు శివలంక కొండలరావు, క్రాంతి కుమార్, పెద్దాడ లావరాజు, జి.గురుబాబు, జి.రాధాకృష్ణ, మేకా సత్యనారాయణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, వై.పాపారావు, నాగేశ్వరరావు, జోగురాజు పాల్గొన్నారు.

కలిసి పనిచేద్దాం.. జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం



జగనన్న కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్ల సమన్వయంతో పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఆవరణలో మాకవరపాలెం మండలం గృహసారథుల, సచివాలయాల కన్వీనర్లకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గృహసారథులు, కన్వీనర్లపై ఉందన్నారు. 2014లో ఆరు వందలకు పైగా ఇచ్చిన హామీలను టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కారన్నారు. టీడీపీ నేతలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు మోసపూరిత కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల హామీల్లో 98.2 శాతం నెరవేర్చిన దమ్మున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. హామీలను నెరవేర్చాం కాబట్టే ఈ రోజు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామన్నారు. అనంతరం జేసీఎస్ కన్వీనర్లుకు మా నమ్మకం నువ్వే జగనన్న ప్రచార సాధన కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల వాసు, సచివాలయాల మండల కన్వీనర్ చిటికెల వెంకటరమణ, బొడ్డు గోవింద్, హరిబాబు, పెట్ల భద్రాచలం, ముకల బాలకృష్ణ, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పోడు పట్టాలు పంపిణీ చేస్తాం

గొలుగొండ: నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాల్లో అర్హులందరికీ పోడు పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలంలో ఇప్పటికే 600 మంది గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చామన్నారు. మరో 300 మంది అర్హత ఉందన్నారు. ఇటీవల తాండవ జలాశయం మత్స్యకారులు సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నక్కా రమణ, కార్యదర్శి జొన్నా రాంబాబులను జాలర్లపేట వద్ద సన్మానించారు. జాలర్ల అభివృద్ధికి ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తుందన్నారు. నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సంఘం ప్రతినిధులు రమణ, రాంబాబు, పార్టీ యూత్ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, మహిళ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణీశాంత్‌రామ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనువాస్, తహసీల్దార్ ఆనందరావు పాల్గొన్నారు.

పేదరికాన్ని దూరం చేసేలా సంక్షేమ పాలన

- గుల్లేపల్లిలో జెడ్పీటీసీ అనురాధ



మహిళలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అనురాధ

కె.కోటపాడు: ప్రజల అవసరాలను పాదయాత్ర ద్వారా గుర్తించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయా వర్గాల వారికి అర్హత మేరకు సంక్షేమ లబ్ధిని కల్పిస్తున్నట్లు జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. గుల్లేపల్లి శివారు నల్ల వేచలపు, రాళ్లపల్లి నివాసితుల సమస్యలను మంగళవారం ఆమె అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థుల తల్లులకు అమ్మఒడి, డ్వాక్రా మాఫీ కోసం వైఎస్సార్ ఆసరా, 45–60 ఏళ్ల వెనుకబడిన వర్గాల మహిళల వ్యాపారాలను నిర్వహించుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు వైఎస్సార్ చేయూత ద్వారా ఏడాదికి రూ.18,750 సీఎం అందిస్తున్నట్లు వివరించారు. ప్రజలంతా సీఎం జగన్‌కు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. సర్పంచ్ బండారు దేముళ్లు, ఎంపీడీవో శచీదేవి, ఈవోపీఆర్డీ ప్రసాద్, హౌసింగ్ ఏఈ రవిబాబు, వెలుగు ఏపీఎం చంద్రకళ, ఏవో సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు.

శంకరంలో ఫ్యామిలీ ఫిజీషియన్

మాడుగుల రూరల్: ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా మంగళవారం శంకరంలో వైద్య శిబిరం నిర్వహించారు. కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారి బి. రవితేజ 65 మంది రోగులను పరీక్షించారు. స్థానిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. 104 వైద్యాధికారి సురేష్ అచేతన రోగుల ఇళ్లకు వెళ్లి పరీక్షించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రామ దేవతల పండగలు




అమ్మవారిని దర్శించుకుంటున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మండలంలోని ఎనిమిది గ్రామాల్లో గ్రామ దేవతల పండగలను ఘనంగా నిర్వహించారు. దిబ్బిడి, పెదమదీన, గున్నెంపూడి, గొర్లెపాలెం, కరక, గొన్నవానిపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం గ్రామదేవతలు పరదేశమ్మ, పైడితల్లమ్మ, తాలమ్మ తదితర గ్రామ దేవతల పండగలు జరిగాయి. కుటుంబ సభ్యులతో గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పలు గ్రామాల్లో గ్రామదేవతలను దర్శించుకున్నారు. దిబ్బిడిలో ఎడ్లబళ్ల పరుగు పందెం, వాలీబాల్ పోటీలతోపాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముగ్గులు, కబడ్డీ, క్రికెట్, కుర్చీ ఆటలు ఉత్సాహంగా సాగాయి. విజేతలకు గ్రామ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులను ప్రదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షుడు జోగా కొండబాబు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు పాల్గొన్నారు.

పందెంరాయుళ్ల అరెస్టు

మునగపాక: గంటవానిపాలెంలో కోడి పందాలాడుతున్న ముగ్గురిని మంగళవారం అరెస్టు చేసి, వారి నుంచి రూ.2,050 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మహమ్మద్ ఆలీ వివరాల ప్రకారం.. గంటవానిపాలెంలో జువ్వాలమ్మ పండగ సందర్భంగా కోడి పందాలు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

13న జాతీయ రహదారి దిగ్బంధం



మాదిగ సమస్యల పోరాట సమితి సభ్యులు

రోలుగుంట: ఎస్సీ వర్గీకరణ విషయంలో మోకాలడ్డుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 13న హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం చేయనున్నట్లు మాదిగ సమస్యల పోరాట సమితి పిలుపునిచ్చింది. మంగళవారం నర్సీపట్నానికి చెందిన సమితి నాయకుడు అరెగెల్ల రాజబాబు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు మద్దతు ఇస్తూ వచ్చిన బీజేపీ ప్రస్తుతం స్పందించకపోవడం బాధాకరమన్నారు. బీజేపీపై యుద్ధానికి సిద్ధమవుదాం.. మాదిగల్ని నమ్మించి మోసం చేస్తే బీజేపీకి బొంద పెడదాం అని అన్నారు. మండల సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులపై పర్యవేక్షణ ఉండాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రీవిద్య



మాట్లాడుతున్న వైద్యాధికారి జాహ్నవి

మాకవరపాలెం: గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని వైద్యాధికారి శ్రీవిద్య సిబ్బందికి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సీహెచ్‌వో రమేష్, ఎంపీహెచ్‌ఈవోలు జాన్సన్, గంగరాజు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు

మాడుగుల రూరల్: కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారులు కె. మాలంనాయుడు, నాగదివ్య పాల్గొన్నారు. కె.జె.పురం పీహెచ్‌సీలో డాక్టర్ శివప్రసాదు పాత్రుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

దేవరాపల్లి: గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారి ఇ. పూజ్య మేఘన సిబ్బందికి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేసి రక్త హీనత ఉన్నవారిని గుర్తించి పీహెచ్‌సీలో వైద్య సేవలందించాలన్నారు. సీహెచ్‌వో ఎస్.వి.వి.ఎస్. ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ పుష్పరాజ్ పాల్గొన్నారు.

మాతాశిశు ఆరోగ్య సేవలపై అవగాహన


కె.కోటపాడు: గ్రామాల్లో గర్భిణులకు మాతా శిశు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారి జాహ్నవి తెలిపారు. మంగళవారం లంకవానిపాలెం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి శైలజ, హెల్త్ సూపర్‌వైజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నవరత్నాల గృహ నమూనా



రోలుగుంట: నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం ప్రభుత్వ పథకాల ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రోలుగుంట మండలం నుంచి కుసుర్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ అప్పన రాంబాబు గృహ నమూనాను ప్రదర్శించారు. అన్ని హంగులతో తయారు చేసిన (లోకాస్ట్ నోకాస్ట్) గృహ నమూనా ఇక్కడ అధికారులను, నాయకులను ఆకట్టుకుంది. టీచర్ రాంబాబుని ఎమ్మెల్యే పెట్ల గణేష్ అభినందించినట్లు హెచ్‌ఎం పిట్ల అచ్యుతం తెలిపారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవం



ఉత్సవ మూర్తులను దర్శించుకుంటున్న భక్తులు

రోలుగుంట: కొండపాలెంలో గౌరీమేశ్వరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీహాలు వద్ద భక్తుల దర్శనార్థం పల్లకిలో ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తులకు మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఇందులో భాగంగా చిడతలు, కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం

బుచ్చెయ్యపేట: మంగళాపురంలో ఆంజనేయస్వామి తీర్థం సందర్భంగా బుధవారం జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కంటే పద్మరేఖ వెంకట్ తెలిపారు. దీంతోపాటు షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

అన్ని రంగాల్లో గురుకుల విద్యార్థులు రాణించాలి

జిల్లా గురుకులాల సమన్వయ అధికారి రూపావతి



ప్రతిభ విద్యార్థిని అభినందిస్తున్న డీసీవో రూపావతి

దేవరాపల్లి: గురుకులాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి ఎస్. రూపవతి తెలిపారు. స్థానిక గురుకుల విద్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్బవరం, కొక్కిరాపల్లి ప్రిన్సిపాళ్లు కె.విజయ్‌కుమార్, కృష్ణతారు, జె. అప్పారావు, కె. చిరంజీవి తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురుకులంలో తనిఖీలు నిర్వహించారు. రాత్రికి సిద్ధం చేసిన వంటకాలను రుచి సంతృప్తి వ్యక్తం చేశారు. టెన్త్, ఇంటర్ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమయాన్ని వృథా చేయకుండా పక్కా ప్రణాళికలతో విద్యా బోధన చేయాలని సూచించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన...

జేఈఈ మెయిన్స్ తొలి విడత పరీక్ష ఫలితాల్లో స్థానిక గురుకులం విద్యార్థులు కె. ప్రీతమ్‌రావు 50 శాతం, సిహెచ్. సరోన్‌లెక్స్ 49 శాతం మార్కులతో క్వాలిఫై అయ్యారు. వీరిని డీసీవో అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర క్రీడా పోటీల్లో సత్తా చాటిన సిహెచ్. సూర్య, ఎం. హరీష్‌లతోపాటు ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్రనాథ్‌ను అభినందించారు. పీడీ రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.